# ....దారి ఒక్కటే!!

అడుసుమల్లి మల్లికార్జున

బోధి వృక్షం క్రింద బుద్ధ బగవానుడిలా– ఆ వేప చెట్టు క్రింద కూర్చొని వున్నాడు– ఆ ముసలాడు

యాభై వసంతాలుగా అదే అతని నివాస స్థలం రైల్వేగేటు దాటగానే నాలుగు రోడ్లు కలిసే చోట ఒక ప్రక్కగా పెద్ద వేప చెట్టు దాన్ని ఆక్రమించుకుని చుట్టూ అరుగు ఆ అరుగు అనుకుని ముసలాడు కూర్చొనే ప్రదేశం– భూమాత నగ్నంగా వుంటుంది

తూర్పు తళ తళ లాడక ముందే చకట వొరకంట లోకాన్ని గమనిస్తున్నప్పుడే– విద్వీలాసంగా ఎదో తత్వం పాడుకుంటూ వొచ్చేస్తాడు

తెల్లగా నిగ నిగ లాడుతున్న ఆ ప్రదేశాన్ని ఆప్యాయంగా చూసుకుని– గోనె సంచి పరచుకుని కూచుంటాడు ముందు తెల్ల గుడ్డ దాని మీద సిల్వర్ బొచ్చె అతని కార్యక్రమాలు పూర్తి అయినాకనే– సూర్య బగవానుడు తన కార్యక్రమాలు ప్రారంభిస్తాడు నిత్యం జరుగుతున్న తంతే అది

ఆ రోజూ – యదాలాపంగా తత్వం పాడుకుంటూ వున్నాడు జనాలకు ముసలాడి మీద జాలి తగ్గిందో లేక పుణ్యం మీద ఇష్టం లేకుండా పోయిందో– సాయంత్రమైనా అతని గల్లాపెట్టె గలగల లాడలేదు

చిరునవ్వుతో బిచాణా ఎత్తివేస్తున్న ముసలాడి కళ్ళు తళుక్కున మెరిశాయి

ఎదురుగా శశిరబాబు

శశిరబాబు ఏనాడూ రూపాయి కి తక్కువ దానం చేసి ఎరుగడు ఒక్కోసారి అంతకంటె ఎక్కువ ఇస్తుంటాడు ఎప్పుడూ ముసలాడితో మాట్లాడడు మౌనంగా వచ్చి డబ్బులు యిచ్చి వెళ్తుంటాడు

శశిరబాబుని చూస్తే చాలు– ముసలాడి కళ్ళు చిత్రంగా మెరుస్తాయి ఎదో తెలని ఆప్యాయత అనురాగంతో అతని కళ్ళు చెమ్మగిల్లుతై

అతనిచ్చే డబ్బుల కోసం కాదు అంత కంటె మధురమైన సాన్నిహిత్యం వాళ్ళిద్దరి మధ్యా వుంది

ఆ అనుభూతి వాళ్ళిద్దరికే తెలుసు

ఆ గుండె తడ వాళ్ళకే పరిమితం

జీవిత ప్రారంబ దశలోని బాల్యం అతి మధురమైనది ఆ రోజుల్లో

నిక్కరు వేసుకుని బడి పుస్తకాలు సంచిలో పెట్టుకుని చిన్న పాదాలకు నల్లబూట్లు వేసుకుని టకటక లాడుతూ బడికి వెళ్తుండే వాడు శశిరబాబు

అదే చెట్టు క్రింద ఆ అరుగు ప్రక్కనే– తన ముసలి తండ్రి ప్రక్కన కూచొని అక్కడక్కడా పడవున్న డబ్బుల్ని ఏరుకుంటూ అప్పుడే వృత్తిలో అడుగు పెట్టేడు ఓ కుర్రాడు

పేరు మాత్రం ముసలాడే

ప్రతి రోజూ అదే దారిన కళకళ లాడుతూ వెళ్ళేవాడు శశిరబాబు సాయంత్రం రవంత అలసిన ముఖంతో వొస్తుండే వాడు

ఆలుచిప్పల్లాంటి కళ్ళతో ముసలాడు చూస్తుండే వాడు అట్లా చూసి చూసి– ముసలాడి గుండెల్లో తెలియని మమకారం ఏర్పడింది ఎప్పుడైనా శశిరబాబు కనిపించక పోతే– ముసలాడి మనసు కకావికలమై పోయేది తర్వాత రోజు కనిపించే వరకు అతని మనసు మనసులో వుండేది కాదు

వాళ్ళిద్దరి మధ్య మాటలు శూన్యం

రోడ్లో వెళ్తూ వుంటే ముసలాడు అట్లాగే చూస్తుంటాడు

ఎప్పుడైనా శశిరబాబు చూసి చిరునవ్వు నవ్వుతాడు

ఆ నవ్వుకే ముసలాడి కళ్ళు తడుస్తాయి

ఓ శుభముహూర్తాన ముసలాడి తండ్రి చచ్చిపోయాడు యువరాజు కాస్తా మహారాజు ఐ పోయాడు– వేప చెట్టు సామ్రాజ్యానికి

ఒకసారి–

చెవిలో ఎంగిలి బడి తను వెలిగిస్తున్నాడు ముసలాడు అప్పుడే వచ్చిన శశిరబాబు జేబులోని ఎల్లర తను గుడ పెవేస్తూ– ముఖం అదోలా పెట్టి అడిగాడు

ఎందుకు 'త్రాగుతావ'

అంతే!!

జీవితంలో మళ్ళ ముసలాడు బీడి ముట్టింది లేదు అతడు కూచొనే పరిసరాల్లో కూడా బీడి ముక్క యి కంటబడితే కప్పు మనేవాడు

రోజులు గడచే కొద్ది వయసుతో బాటు ముసలాడి గుండెల్లో మమకారం కూడా పెరుగుతూ వచ్చింది

చూస్తుండగానే శశిరబాబు కాలేజిలో చేరాడు సివిగా దర్జాగా యవ్వనంతో అందంగా వుండేవాడు ముసలాడు నిక్కర్ల లోంచి చిరిగిన పంచల్లోకి వొచ్చాడు

ఒకరోజు–

కళ్ళు మూసుకుని ఎదో పాడుకుంటున్న ముసలాడు అలికిడికి కళ్ళు తెరిచాడు

పది రూపాయల కాయితం

ఎదురుగా నవ్వుతో శశిరబాబు

ముసలాడి కేమి అర్థం కాలేదు

ఉద్యోగం వచ్చింది – అంటూ అల్లంత దూరంలో వున్న స్నేహితులతో కలిసి పోయాడు

ఉద్వేగంతో ఆనందంతో ముసలాడి కళ్ళలోంచి కన్నీరు జలజల రాలాయి

తర్వాత కొద్దిరోజులు 'శశిరబాబు కనిపించలేదు బిడ్డ కనిపించని మాతృ హృదయంలా తల్లడిల్లి పోయింది– ముసలాడి మనసు ఎదో ఆలోచిస్తూ నిర్జీవంగా గడిపేవాడు

అప్పుడే విచిత్రంగా మాధవయ్య పంతులుతో ముసలాడికి మాటలు కలిశాయి

మాధవయ్య పంతులు ఎప్పుడైనా వచ్చి ఆ అరుగు మీద రవంత సేపు కూచొనే వాడు

జీవిత పరమార్థాన్ని బోధించే కొన్ని తత్వాలు చిన్న చిన్న సంస్కృత శ్లోకాలు అతని ద్వారానే విన్నాడు ముసలాడు అదే ధ్యాసతో అపలలగా వాటిని పాడేవాడు తెలియని పదాలకు అర్థం చెప్పించుకునే వాడు

ముసలాడి జీవితంలో అవి చాల అద్భుతమైన రోజులు

గురువులా వచ్చి దేవుడిలా మాయమయ్యాడు మాధవయ్య పంతులు ముసలాడు మాత్రం ఆ పాటలను వొదల లేదు

సూర్యుడు పడమటి కొండల్లోకి దిగిన తర్వాత లోకమంతా మంచమైన కాంతితో నిండుకుని వున్నప్పుడు– కమ్మని గొంతుతో ముసలాడు పాడే తత్వగీతాలను గమనించకుండా వెళ్ళేవారు అరుయి ఆ దారిన వెళ్ళే ప్రతి ఒక్క రూ ఆ పాటలకు కట్టుబడి పోయేవాళ్ళు ముసలాడి ఆదాయం కూడ పెరిగింది

ఆ సమయంలోనే ట్రైనింగ పరియడ్ ముగించుకుని వొచ్చాడు– శశిరబాబు

తర్వాత వాళ్ళ జీవితంలో మార్పులు చకచకా

జరిగిపోయాయి ఉద్యోగంలో చేరిన శశిరబాబు పెళ్ళి చేసుకున్నాడు ఆ జంట ముచ్చటగా అట్లా వెళ్తుంటే ముసలాడి మనసు ఆనందంతో నిండిపోయేది శశిరబాబు కూడ జీవితంలో పడిపోయి ముసలాడి గురించి పెద్దగా పట్టించుకోలేదు ముసలాడు ఎప్పుడూ అట్లా ఆలోచించేవాడు కాదు శశిరబాబు కనపడితే చాలు

చాల రోజుల తర్వాత అడిగాడు శశిరబాబు

పెళ్ళి చేసుకున్నావా?

అంతే!!

మర్నాడు ఓ పిల్ల మెడలో పసుపు తాడుకట్టి తన ప్రక్కనే కూచో పెట్టుకున్నాడు

శశిరబాబు ఆ మాట అనకండా వుంటే ముసలాడు పెళ్ళి సంగతే ఆలోచించే వాడు కాదు

ఇద్దరూ సంసారంలో పడిపోయారు ఎవరి సంసారం వారికి బారమై సంతోషమై- చిత్ర విచిత్రంగా సాగింది

శశిరబాబు రెండు లక్షలతో ఒక చక్కని ఇల్లు కట్టించాడు ముసలాడూ ఒక పూరి పాక వేసుకున్నాడు

ఇద్దరూ జీవిత రదాన్ని నెట్టుకుని నడివయసులో ప్రవేశించారు

శశిరబాబుకి ప్రమోషన్ వచ్చి ఆపిసర్ అయ్యాడు పిల్లలు ఉద్యోగం తీరిక లేకుండా పోయింది

ఎప్పుడైనా వొచ్చేవాడు

రూపాయి కాయితం తిసి ముసలాడి దగ్గర వేసి వెళ్ళిపోయేవాడ శశిరబాబు ఆకారమే మారిపోయింది

గోల్డ్ ఫ్రేమ్ కంటి అద్దాలు చంపల దగ్గర తెల్లబడ్డ వెంట్రుకలు చిరు బొజ్జ – మనిషిలో గంబీరత హుందాతనం వుట్టిపడుతూ వుంటాయి

ముసలాడికి యాభై వసంతాలు నిండుకున్నాయి

అట్లా ఇద్దరూ బాల్య యవ్వన కౌమార్య దశలను దాటుకుని వృద్ధాప్యంలో ప్రవేశించారు

వయసు పైన బడ్డాక శశిరబాబు పూర్వంలా కనిపించే వాడు కాదు ముసలాడికి కూడ చూపు తగ్గిపోయింది

మామూలుగా వొచ్చిన ముసలాడు ఆ రోజు డబ్బులు రానందుకు బాద పడలేదు ఈ తత్వ గీతాలు పాడి అందులో బావాన్ని గ్రహించి కొంత నిబ్బరత అలవాటు చేసుకున్నాడు

ఆ చిరు సంధ్యా సమయంలో శశిరబాబుని చూసి ఆశ్చర్యపడ్డాను సామాన్యంగా చీకటి పడ్డాక ఎప్పుడూ కనిపించడు అట్లాంటిది ఈ రోజు కనిపించే సరికి ముసలాడికి చిత్రంగా వుంది

శశిరబాబు మౌనంగా కొంత చిల్లర తీసి ముసలాడికి యిచ్చి వెళ్ళిపోయాడు

ముసలాడికి ఎందుకో అనుమానం వేసింది ఆ నడకలో ఆ ముఖంలో ఏదో రవంత ఆలోచన దిగులు వున్నట్టు తోచింది కనుచూపు దాటే వరకు అట్లాగే చూస్తుండి పోయాడు

ఆ రాత్రి ముసలాడికి నిద్ర పట లేదు

ఎన్నడూ లేనిది శశిరబాబు అలా చూసే సరికి ఎంతో బాద కలిగింది

ఆయనకేం మహరాజా మంచి మనసు కావలసినంత డబ్బు చక్కని సంసారం ఎప్పుడూ లేనిది – ఇన్నేళ్ళ తర్వాత ఎందుకట్లా వున్నాడు ఏమో! తన చూపులోనే తేడా వుంటుంది అంతే అనుకున్నాడు

జీవితము శాశ్వతము కాదూ
బావ రాజ్యమున కంతూ లేదూ

ఏ విదాన తుద నెగ్గేమో
దేవుడూ నిర్మోహ మాటంటా –

గొణుక్కుంటూ వుండిపోయాడు ఆ రాత్రి

వొంట్లో నలతగా వుండి ప్రొద్దున్నే నిద్ర లేవలేకపోయాడు మద్యాహ్నం బయలుదేరాడు అక్కడ కూచున్నాడే గాని మనసంతా శశిరబాబు మీదే కనిపిస్తాడేమోనని ఆశగా వుండిపోయాడు

శశిరబాబు కనిపించలేదు

ఆలోచనగా వుండిపోయాడు – ముసలాడు

చీకటి నల్లగా నిగనిగ లాడుతూ లోకంపై పడుతోంది పక్షులు కిలకిల మంటూ చెట్టు పైకి చేరుతున్నాయి వీది దీపాలు మిణుకు మిణుకు మంటున్నాయి

ఉన్నదేమో వున్నే వుంది
లేనిదేమో లేనే లేదు

ఉన్నది పొమ్మన్నా పోదూ
లేనిది రమ్మన్నా రాదూ

గొణుక్కుంటూ సర్దుకుంటున్నాడు ముసలాడు

అప్పుడే శశిరబాబు వచ్చి అరుగు మీద ఓ ప్రక్కగా కూచొని ముసలాడి వొంక చూస్తున్నాడు

ముసలాడు గమనించలేదు

ఎందుకో ముసలాన్ని అట్లాగే చూడాలనిపించింది శశిరబాబు పెదాలపై లేత నవ్వు మెరిసింది

ముసలాడితో పోల్చుకుని ఆలోచిస్తున్నాడు

ఏముంది? తేడా వాడూ పుట్టాడు తనూ పుట్టాడు వాడూ పెరిగాడు తనూ పెరిగాడు తన లాగే పెళ్ళి చేసుకున్నాడు అట్లాగే ముసలితనం వొచ్చేసింది – ఇద్దరికి

ఆలోచిస్తూ వులిక్కి పడ్డాడు –శశిరబాబు

ఎంత త్వరగా నడిచిపోయింది జీవితం

ఆలోచనతో శశిరబాబు మనసు నీరైపోయింది

అంతా సర్దుకుని పాట పాడుకుంటూ కర్ర సాయంతో పైకి లేచేడు ముసలాడు

ముసలాడితో తనివి తీరా మాట్లాడాలనిపించింది శశిరబాబుకి

ఇంటికేనా అడిగాడు

కళ్ళు చిట్లించి చూశాడు ముసలాడు

వొళ్ళు పులకరించింది



కూర్చొ మన్నాడు శశిరబాబు అటు జరిగి స్థలం చూపిస్తూ

అవునులే బాబూ - అంటూ అరుగు ఆనుకుని చతికలపడ్డాడు

అంతవరకు వున్న నీరసం ఆకలి కాస్తా మాయమైపోయాయి ఒకరి నొకరు చూసుకుంటూ వుండిపోయారు

ఎట్లా వుంది జీవితం

వూహించని ప్రశ్నకు ముసలాడు ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు

ఏమిటో! నిన్న పుట్టి ఈ రోజు ముసలి వాళ్ళమైనట్టుంది నవ్వేడు శశిరబాబు

నిజమే! బాబూ తమరు సంచి భుజానికి తగిలించుకుని బడికి వెళ్ళటం నాకు ఇప్పటికి కళ్ళ ముందు మెదలాడుతాది అప్పుడే జీవితం అయిపోయిందంటే నాకూ ఆశ్చర్యంగానే వుంది బాబూ ముసలాడు సంబరంతో ఇంకా మాట్లాడుతూనేవున్నాడు

అది సరే నువ్వెప్పుడూ బాధ ఎరగనట్లే ఎంతో సంతోషంగా వుంటావు జీవితం నకు బాగా సరిపోయినట్టుంది ఏమి సమాధానం వొస్తుందో అని శశిరబాబు ముసలాడి ముఖంలోకి చూశాడు

బాధలు ఎవరికి వుండవు బాబూ మాదవయ్య పంతులుగారి పుణ్యమా అని అప్పటికి చిరునవ్వుతో

# ... దారి ఒక్కటే!!

సర్దుకోవటం నేర్చుకున్నాను అన్నాడు ముసలాడు

మళ్లీ ఇద్దరి మధ్యా నిశ్శబ్దం''

ఇంకా ఎన్నో విషయాలు చెప్పాలని శశిరబాబు అనుకున్నాడు కాని మాట రాలేదు సంభాషణ అస్తవ్యస్తంగా సాగినా కొంత బాధ తీరినట్లుంది

చీకటి పడింది - లేచాడు శశిరబాబు

ముసలాడు కూడా లేచి నుంచున్నాడు

వెళ్ళే ముందు శశిరబాబు అన్నాడు-

ఈ మధ్య నాకు జబ్బు చేసింది పెద్ద జబ్బు మళ్లీ వొస్తే బ్రతకను తిరిగి చూస్తానో లేదో! ఇంకా చాలా మాట్లాడాలని వుంది

తల వొంచుకుని వెళ్ళిపోతున్నాడు శశిరబాబు

శశిరబాబు గొంతులో జీర కనిపెట్టేశాడు ముసలాడు

అంత పెద్ద మనిషి అట్లా మాట్లాడే సరికి ముసలాడి కళ్ళు చెమ్మగిల్లినై

ఆలోచిస్తూ ఇంటి దారి పట్టాడు

శశిరబాబు మాటల్లో అర్థాన్ని వెతుక్కోసాగాడు

ఎప్పుడూ లేనిది ఈ రోజు అట్లా ఎందుకు మాట్లాడినట్లు' పుట్టినప్పట్నుంచి వడ్డించిన విస్తరి ఆయన జీవితం మరి ఎందుకో ఆ ఆలోచన

పుట్టిన మనిషికి చావు తప్పదు జీవిత కాలంలో ఎంత సంతోషాన్ని ఎవరు పొందారనేదే ముఖ్యం - మాదవయ్య పంతులు మాటలు గుర్తొచ్చాయి ముసలాడికి

ప్రశ్నలు వేసుకుంటూ సమాధానం వెతుక్కుంటూ రోజులు గడపసాగేడు ముసలాడు

అతని ఆలోచనలు ఒక కొలిక్కి రాకముందే - ఒక సాయంత్రం - ఊరేగింపుతో వొస్తున్న శశిరబాబు శవాన్ని చూశాడు ముసలాడు

వ్యాన్ పైభాగాన శశిరబాబు నిశ్చింతగా నిద్రపోతున్నాడు చుట్టూ వందల మంది జనం పెద్ద పెద్ద ఉద్యోగస్థులు ధనవంతులు అందరూ తలలు దించుకుని నడుస్తున్నారు ఎవరో మందు సామాగ్రి కాలుస్తున్నారు వ్యాన్ ముసలాన్ని దాటుతోంది

చీకటి పడింది అన్న మాటే ముసలాడి చెవుల్లో వినిపిస్తోంది

ముసలాడి కళ్ళంబడి నీళ్ళు రాలేదు

నిర్వికారంగా కూర్చొండిపోయాడు

అట్లా కూర్చొనే

ఆ ఆలోచనతోనే


ఆ చెట్టు క్రిందనే చచ్చిపోయాడు ముసలాడు

సరిగ్గా అప్పుడే -

శశిరబాబు సమాధికి రంగులు వేస్తున్నారు

శ్మశానం ఆప్యాయంగా ఆహ్వానించింది ముసలాణ్ని. □


నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సంబరంలో
మల్లాది వెంకటకృష్ణమూర్తి యువతరం నవల సావిరహే
జనవరి 20 విడుదల!




ఒకరినొకరు -ఆకర్షించాలంటే అయస్కాంతం వుండాలి
"సావిరహే" మీకో ప్రేమ అయస్కాంతం

Konark ads

టీనేజ్ లవ్ స్టోరీ!
ప్రేమలో కూడా కొత్తదనాన్ని చూపించే
మల్లాది నవల
సావిరహే
నవల ప్రేమికులకే కాక
పెళ్లయిన వాళ్లకి కూడా
ఆసక్తిని కలిగిస్తుంది

ఫ్యామిలీ థ్రిల్లర్!
భార్యాభర్తలమధ్య వుండే
ఉదాసీనతని, రొటీన్‌ని తగ్గించే
సైంటిఫిక్ ట్రిక్స్‌ని బోధించే
మల్లాది నవల
మందాకిని కూడా
మా వద్ద లభిస్తుంది

Bachi

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2. Ph: 63322.



నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో

[శ్రీనివాసరావు షాపులు]

అన్ని రకముల సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్ అండ్ డ్రస్ మెటీరియల్స్ హోల్‌సేల్ అండ్ రిటైల్ ధరలకు పేరుగాంచిన

**శ్రీ జయలక్ష్మి వస్త్రాలయం,**
మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్, షాపు నెం 28-29

**జయలక్ష్మి మ్యాచింగ్ సెంటర్,**
మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్, షాపు నెం 25.

**జయలక్ష్మి శారీస్ సెంటర్,**
మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్, షాపు నెం. 1025.

**జయలక్ష్మి టెక్స్‌టైల్స్,**
మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ఎదుట,
జనతా బజార్, షాపు నెం 28

**చీరాల - 523156**
ఫోన్స్ 634 & 705